29-11-2020 "అవ్యక్తబాప్‌దాదా" ఓంశాంతి రివైజ్: 23-01-1987 మధువనము

సఫలతా నక్షత్రాల విశేషతలు

ఈరోజు జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రుడు తమ మెరుస్తూ ఉన్న నక్షత్రమండలాన్ని చూస్తున్నారు. అవి ఆకాశంలోని నక్షత్రాలు, ఇవి భూమిపై ఉన్న నక్షత్రాలు. అవి ప్రకృతి యొక్క శక్తి, ఇవి పరమాత్మ నక్షత్రాలు, ఆత్మిక నక్షత్రాలు. ఆ నక్షత్రాలు కూడా రాత్రిలోనే ప్రకటమవుతాయి, ఈ ఆత్మిక నక్షత్రాలు, జ్ఞాన నక్షత్రాలు, మెరిసే నక్షత్రాలు కూడా బ్రహ్మారాత్రిలోనే ప్రకటమవుతాయి. ఆ నక్షత్రాలు రాత్రిని పగలుగా చెయ్యలేవు కేవలం సూర్యుడు మాత్రమే రాత్రిని పగలుగా చేస్తాడు. కాని నక్షత్రాలైన మీరు జ్ఞానసూర్యుడు, జ్ఞానచంద్రుని జతలో సాథీలుగా అయి రాత్రిని పగలుగా చేస్తారు. ఎలాగైతే ప్రకృతిలోని నక్షత్ర మండలంలో అనేక ప్రకారాల నక్షత్రాలు మెరుస్తూ కనిపిస్తాయో అలా పరమాత్మ నక్షత్ర మండలంలో కూడా రకరకాల నక్షత్రాలు మెరుస్తూ కనిపిస్తున్నాయి. కొన్ని నక్షత్రాలు సమీపంగా ఉన్నాయి, కొన్ని నక్షత్రాలు దూరంగా కూడా ఉన్నాయి. కొన్ని సఫలతా నక్షత్రాలుగా ఉంటే, కొన్ని ఆశా నక్షత్రాలుగా ఉన్నాయి. కొన్ని ఒకే స్థితి కలిగి ఉన్నాయి, కొన్ని స్థితిని మార్చుకునేవిగా ఉన్నాయి. అవి స్థానాన్ని మారుస్తాయి, ఇక్కడ స్థితి మారుతుంది. ప్రకృతిలోని నక్షత్రమండలంలో తోకచుక్కలు కూడా ఉన్నాయి. అనగా ప్రతి విషయంలో, ప్రతి కార్యంలో "ఇది ఎందుకు, ఇది ఏమిటి" - అని అడిగే తోక కలిగిన వారు అనగా ప్రశ్నలడిగేవారు తోకచుక్కలు. ఎలాగైతే ప్రకృతిలోని తోకచుక్కల ప్రభావం పృథ్వికి భారంగా భావించబడ్తుందో అలా మాటిమాటికి ప్రశ్నలడిగేవారు ఈ బ్రాహ్మణ పరివారంలో వాయుమండలాన్ని భారంగా చేస్తారు. ఇందులో అందరు అనుభవీలే. ఎప్పుడైతే స్వయం పట్ల కూడా సంకల్పంలో "ఏమిటి, ఎందుకు" అనే తోక ఏర్పడ్తుందో అప్పుడు మనసు మరియు బుద్ధి యొక్క స్థితి స్వయం పట్ల భారంగా అవుతుంది. జతజతలో ఒకవేళ ఏదైనా సంఘటన మధ్యలో లేక సేవా కార్యం పట్ల ఎందుకు, ఏమిటి, ఇలా, ఎలా..... ఇలాంటి ప్రశ్నల క్యూ అనే తోక ఏర్పడ్తే సంఘటనలోని వాతావరణం లేక సేవాక్షేత్రంలోని వాతావరణం వెంటనే భారంగా అవుతుంది. కనుక స్వయం పట్ల, సంఘటన లేక సేవ పట్ల ప్రభావం పడ్తుంది కదా. జతజతలో ప్రకృతిలోని చాలా నక్షత్రాలు పై నుండి కింద కూడా పడ్తాయి. అప్పుడవి ఏమవుతాయి? రాళ్లగా అవుతాయి. పరమాత్మ నక్షత్రాలలో కూడా ఎప్పుడైతే నిశ్చయము, సంబంధము లేక స్వ ధారణ యొక్క ఉన్నతమైన స్థితి నుండి కిందికి వస్తారో అప్పుడు రాతిబుద్ధి గలవారిగా అవుతారు. ఎలాంటి రాతిబుద్ధి గలవారిగా అవుతారు? ఎలాగైతే రాయికి ఎన్ని నీళ్లు పోసినా ఆ రాయి కరగదో, రూపం మారుతుంది కాని కరగదో, రాతికి కొద్దిగా కూడా ధారణ జరగదో అలా ఎప్పుడైతే రాతిబుద్ధి గలవారిగా అవుతారో ఆ సమయంలో ఎవరు ఎంతగా మంచి విషయాలు అనుభూతి చేయించినా అనుభూతి చేసుకోరు. ఎంతగా జ్ఞానమనే నీరు పోసినా పరివర్తనవ్వరు. విషయాలను మారుస్తుంటారు కాని స్వయం మారరు. దీనినే రాతిబుద్ధిగా అవ్వడమని అంటారు. కనుక ఈ పరమాత్మ నక్షత్రమండలంలోని నక్షత్రాలలో నేను ఎలాంటి నక్షత్రాన్ని? అని స్వయాన్ని ప్రశ్నించుకోండి.

అన్నిటికంటే శ్రేష్ఠమైనవి సఫలతా నక్షత్రాలు. సఫలతా నక్షత్రాలు అనగా వారు సదా <u>స్వ ప్రగతిలో సఫలతను అనుభవం చేస్తారు అనగా తమ పురుషార్థ విధిలో సదా సహజంగా సఫలతను</u>

అనుభవం చేస్తారు. సఫలతా నక్షత్రాల సంకల్పంలో కూడా, స్వ పురుషార్థం పట్ల కూడా ఎప్పుడూ "ఏమో, ఇది అవుతుందో అవ్వదో తెలీదు, చెయ్యగలనో లేదో తెలీదు" - ఇలాంటి అసఫలత అంశమాత్రం కూడా ఉండదు. ఎలాగైతే 'సఫలత జన్మసిద్ధ అధికారము' అనే స్లోగన్ ఉందో అలా వారు స్వయం పట్ల సదా సఫలతను అధికార రూపంలో అనుభవం చేస్తారు. అధికారము అనగా శ్రమ లేకుండా, అడగకుండా ప్రాప్తించేది. సహజంగా మరియు స్వతహాగా ప్రాప్తించే దానినే అధికారమని అంటారు. అలాగే ఒకటేమో, స్వయం పట్ల సఫలత, రెండవది- తమ సంబంధ-సంపర్కాలలోకి వస్తూ, బ్రాహ్మణాత్మలతో గాని, లౌకిక పరివారం లేక లౌకిక కార్య సంబంధంలో గాని, అన్ని సంబంధ-సంపర్కాలలో సంబంధంలోకి వస్తూ, సంపర్కంలోకి వస్తూ ఎంత కష్టమైన విషయమైనా సఫలతా అధికారం యొక్క ఆధారంతో సహజంగా అనుభవం చేస్తారు అనగా సఫలతా ప్రగతిలో ముందుకు వెళ్తూ ఉంటారు. సమయం పట్టవచ్చు కాని సఫలతా అధికారం ప్రాప్తి అవ్వనే అవుతుంది. ఈవిధంగా స్థూలమైన కార్యము, అలౌకిక సేవా కార్యము అనగా రెండు క్షేత్రాల కర్మలలో సఫలత గురించి నిశ్చయబుద్ధి విజయులుగా ఉంటారు. అక్కడక్కడ పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది, వ్యక్తుల ద్వారా సహనం కూడా చేయాల్సి వస్తుంది కాని ఆ సహించడం ఉన్నతికి మార్గంగా అవుతుంది. పరిస్థితిని ఎదుర్కుంటూ, పరిస్థితి స్వస్థితికి ఎగిరేకళ సాధనంగా అయిపోతుంది అనగా ప్రతి విషయంలో సఫలత స్వతహాగా, సహజంగా మరియు తప్పకుండా ప్రాప్తి అవుతుంది.

సఫలతా నక్షత్రాల విశేషమైన గుర్తు - వారికి ఎప్పుడూ స్వయం సఫలత గురించిన అభిమానం ఉండదు, దానిని వర్ణన చెయ్యరు, తమ పాటలను(మహిమను) పాడరు కాని ఎంత సఫలతయో అంత నమ్రచిత్తులుగా, నిరహంకారులుగా, నిర్మల స్వభావులుగా ఉంటారు. ఇతరులు వారి పాటలు పాడ్తారు కాని వారు స్వయం సదా తండ్రి గుణాలను పాడ్తారు. సఫలతా నక్షత్రాలు ఎప్పుడూ ప్రశ్నించరు. సదా బిందురూపంలో స్థితులై ప్రతి కర్మలో ఇతరులకు కూడా 'డ్రామా బిందువు' యొక్క స్మృతినిప్పిస్తూ, విఘ్నవినాశకులుగా, సమర్థులుగా చేస్తూ సఫలతా గమ్యానికి సమీపంగా తీసుకొస్తూ ఉంటారు. సఫలతా నక్షత్రాలు ఎప్పుడూ హద్దు సఫలతలోని ప్రాప్తిని చూసి ఆ ప్రాప్తి యొక్క స్థితిలో చాలా సంతోషించడం మరియు పరిస్థితి వస్తే లేక ప్రాప్తి కొద్దిగా తక్కువైతే సంతోషం తక్కువవ్వడం - ఇలా స్థితిని పరివర్తన చేసుకునేవారిగా ఉండరు. సదా బేహద్ సఫలతామూర్తులుగా ఉంటారు. ఏకరసంగా, ఒకే శ్రేష్ఠమైన స్థితిలో స్థితులై ఉంటారు. బాహ్య పరిస్థితి లేక కార్యంలో బాహ్యరూపంలో ఇతరులకు అసఫలతగా అనుభవమవ్వవచ్చు కాని సఫలతా నక్షత్రాలు అసఫలతా స్థితి యొక్క ప్రభావంలోకి రాకుండా సఫలత యొక్క స్వస్థితి ద్వారా అసఫలతను కూడా పరివర్తన చేస్తారు. ఇవి సఫలతా నక్షత్రాల విశేషతలు. ఇప్పుడు నేను ఎవరు? అని స్వయాన్ని ప్రశ్నించుకోండి. కేవలం ఆశావాదిగా ఉన్నానా లేక సఫలతా స్వరూపంగా ఉన్నానా? ఆశావాదులుగా అవ్వడం కూడా మంచిదే కాని కేవలం ఆశావాదులుగా అయి నడవడం, ప్రత్యక్ష సఫలతను అనుభవం చెయ్యకపోవడం, ఇందులో అప్పుడప్పుడు శక్తిశాలిగా, అప్పుడప్పుడు వ్యాకులపడడం..... ఇలాంటి హెచ్చుతగ్గులను ఎక్కువగా అనుభవం చేస్తారు. ఒకవేళ ఏదైనా విషయంలో ఎక్కువగా హెచ్చుతగ్గులవుతూ ఉంటే అలసట వస్తుంది కదా. కనుక ఇందులో కూడా నడుస్తూ నడుస్తూ అలసట యొక్క అనుభవం వ్యాకులపడేలా చేస్తుంది. కనుక నిరాశవాదుల కంటే ఆశావాదులుగా ఉండడం మంచిదే కాని సఫలతా స్వరూపాన్ని అనుభవం

చేసేవారు సదా శ్రేష్ఠులు. మంచిది. నక్షత్రమండలం కథను విన్నారా? కేవలం మధువనం హాలు మాత్రమే నక్షత్రమండలం కాదు, బేహద్ బ్రాహ్మణ ప్రపంచమంతా నక్షత్రమండలమే. మంచిది.

వచ్చినటువంటి కొత్త పిల్లలందరు కొత్తవారు కూడా మరియు పాతవారు కూడా ఎందుకంటే అనేక కల్పాలు వచ్చారు కనుక మీరు చాలా పాతవారు కూడా అయ్యారు. కనుక కొత్త ఉమంగ-ఉత్సాహాలతో బాబాను మిలనం చేయాలనే కొత్త పిల్లల కోరిక డ్రామానుసారం పూర్తి అయింది. చాలా ఉమంగం ఉండినది కదా. వెళ్లాలి, వెళ్లాలి.... అని ఎంత ఉమంగం ఉండినదంటే డైరెక్షన్లు (సూచనలు) కూడా వినలేదు. మిలనం చేయాలనే మస్తీలో ఉన్నారు కదా. తక్కువగా రండి, తక్కువగా రండి అని ఎంతగా చెప్పినా ఎవరైనా విన్నారా? బాప్‌దాదా డ్రామాలోని ప్రతి దృశ్యాన్ని చూసి హర్షితమవుతారు. ఇంతమంది పిల్లలు రావాల్సే ఉంది కనుక వచ్చేశారు. అన్నీ సహజంగా లభిస్తున్నాయి కదా? ఏ కష్టమూ లేదు కదా? ఇది కూడా డ్రామానుసారం, సమయానుసారం రిహార్సల్ జరుగుతోంది. అందరు సంతోషంగా ఉన్నారు కదా? కష్టాన్ని సహజంగా చేసుకునేవారు కదా? ప్రతి కార్యంలో సహయోగమివ్వడం, ఏ ఆదేశం లభిస్తుందో అందులో సహయోగులుగా అవ్వడం అనగా సహజంగా చెయ్యడం. ఒకవేళ సహయోగమిస్తే 5 వేల మంది కూడా ఇమిడిపోతారు(సరిపోతారు), సహయోగులుగా అవ్వకుంటే అనగా విధిపూర్వకంగా నడవకుంటే 500 మంది సరిపోవడం కూడా కష్టము కనుక దాదీలకు మీరు ఎలాంటి రికార్డు చూపించి వెళ్లాలంటే, అందరి మనసు నుండి '5 వేల మంది 500 మంది వలె ఇమిడిపోయారు' అని వెలువడాలి. దీనినే కష్టాన్ని సహజంగా చెయ్యడమని అంటారు. కనుక అందరు మీ రికార్డును మంచిగా నింపారు కదా? సర్టిఫికెట్ (ప్రమాణ పత్రము) మంచిగా లభిస్తోంది. ఇలాగే సదా సంతోషంగా ఉండాలి మరియు సంతోషపరచాలి. అప్పుడు సదా చప్పట్లు మోగుతూ ఉంటాయి. రికార్డు బాగుంది కనుక చూడండి, డ్రామానుసారం రెండు సార్లు కలవడం జరిగింది. డ్రామానుసారం కొత్తవారికి ఈ గౌరవం లభించింది. మంచిది.

సదా ఆత్మిక సఫలత యొక్క శ్రేష్ఠ నక్షత్రాలకు, సదా ఏకరస స్థితి ద్వారా విశ్వానికి వెలుగునిచ్చేవారు, సదా జ్ఞానసూర్యుడు, జ్ఞానచంద్రుని జతలో ఉండేవారు, సదా అధికారం యొక్క నిశ్చయం ద్వారా నశా మరియు నమ్రచిత్త స్థితిలో ఉండేవారు, ఇలాంటి పరమాత్మ నక్షత్ర మండలంలోని మెరిసే నక్షత్రాలందరికి జ్ఞానసూర్యుడు, జ్ఞానచంద్రులైన బాప్‌దాదాల ఆత్మిక స్నేహసంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.

పార్టీలతో కలయిక - 1. స్వయాన్ని సదా నిర్విఘ్నంగా, విజయీరత్నంగా భావిస్తున్నారా? విఘ్నాలు రావడం మంచి విషయమే కాని విఘ్నాలు మిమ్ములను ఓడించరాదు. విఘ్నాలు రావడం అనగా సదాకాలానికి దృఢంగా అవ్వడం. విఘ్నాలను కూడా ఒక మనోరంజన ఆటగా భావించి దాటుకునేవారినే నిర్విఘ్న విజయులని అంటారు. కనుక విఘ్నాలకు భయపడేవారు కాదు కదా? తండ్రి జతలో ఉన్నపుడు భయపడే విషయమేదీ లేదు. ఎవరైనా ఒంటరిగా ఉంటే భయపడ్తారు. కాని ఒకవేళ ఎవరైనా జతలో ఉంటే భయపడరు, ధైర్యవంతులుగా అవుతారు. కనుక ఎక్కడ తండ్రి తోడు ఉందో అక్కడ విఘ్నాలు భయపడ్తాయా లేక మీరు భయపడ్తారా? సర్వశక్తివంతుని ఎదుట విఘ్నం ఏ పాటిది? ఏమీ లేదు కనుక విఘ్నము ఆటగా అనిపిస్తుంది, కష్టమనిపించదు. విఘ్నాలు అనుభవీలుగా, శక్తిశాలిగా చేస్తాయి. ఎవరైతే సదా తండ్రి స్మృతి మరియు సేవలో మునిగి ఉంటారో, బిజీగా

ఉంటారో వారు నిర్విఘ్నంగా ఉంటారు. ఒకవేళ బుద్ధి బిజీగా లేకుంటే విఘ్నము లేక మాయ వస్తుంది. ఒకవేళ బిజీగా ఉంటే మాయ కూడా దూరంగా వెళ్ళిపోతుంది. లెక్కలేనన్ని సార్లు విజయులుగా అయ్యారు కనుక విజయాన్ని ప్రాప్తి చేసుకోవడం పెద్ద విషయమేమీ కాదు. ఏ పనినైతే అనేకసార్లు చేసి ఉంటామో, అది సులభంగా అనిపిస్తుంది. కనుక మీరు అనేకసార్లు విజయులుగా అయ్యారు. సదా సంతోషంగా ఉండేవారే కదా? మాతలు సదా సంతోషంగా ఉంటారా? ఎప్పుడూ ఏడ్వరు కదా? ఎప్పుడైనా ఏదైనా అలాంటి పరిస్థితి వస్తే ఏడుస్తారా? ధైర్యవంతులు. పాండవులు మనసులో అయితే ఏడ్వరు కదా? ఇది "ఎందుకు జరిగింది, ఎలా జరిగింది"... ఇలాంటి ఏడ్పు రాదు కదా? తండ్రి వారిగా అయి కూడా ఒకవేళ సదా సంతోషంగా లేకుంటే ఇంకెప్పుడుంటారు? తండ్రివారిగా అవ్వడమనగా సదా సంతోషంగా ఉండడం. దు:ఖమూ లేదు, దు:ఖంలో ఏడ్వనూ ఏడ్వరు. అన్ని దు:ఖాలు దూరమైపోయాయి. కనుక మీ ఈ వరదానాన్ని సదా గుర్తుంచుకోండి. మంచిది.

2. స్వయాన్ని ఈ ఆత్మిక తోటలోని ఆత్మీయ ఆత్మిక గులాబీగా భావిస్తున్నారా? సువాసన కారణంగా పుష్పాలన్నిటిలో గులాబి పుష్పము ప్రియంగా అనిపిస్తుంది. అది గులాబి పుష్పము, మీరందరు ఆత్మిక గులాబీలు. ఆత్మిక గులాబి అనగా అందులో సదా ఆత్మిక సుగంధముంటుంది. ఆత్మిక సుగంధము గల మీరు ఎక్కడ చూసినా, ఎవరిని చూసినా ఆత్మనే చూడండి, దేహాన్ని చూడకండి. స్వయం కూడా సదా ఆత్మిక స్థితిలో ఉంటారు, ఇతరులలో కూడా ఆత్మనే చూస్తారు. వీరినే ఆత్మిక గులాబీలని అంటారు. ఇది తండ్రికి చెందిన తోట. ఎలాగైతే తండ్రి ఉన్నతాతి ఉన్నతులో అలా తోట కూడా ఉన్నతాతి ఉన్నతమైనది, ఈ తోటకు ఆత్మిక గులాబీలైన మీరు విశేషమైన అలంకారము అంతేకాక మీ ఆత్మిక సుగంధము అనేకమంది ఆత్మలకు కళ్యాణము చేస్తుంది.

ఈరోజు విశ్వంలో ఏవైతే కష్టాలున్నాయో వాటన్నిటికి కారణం - ఒకరినొకరు ఆత్మగా చూసుకోకపోవడమే. అన్ని సమస్యలు దేహాభిమానం కారణంగానే ఉన్నాయి. దేహీ అభిమానులుగా అయితే అన్ని సమస్యలు సమాప్తమవుతాయి. కనుక ఆత్మిక గులాబీలైన మీరు విశ్వంపై ఆత్మిక సుగంధాన్ని వ్యాపింపజేసేందుకు నిమిత్తులు, ఇలాంటి నశా సదా ఉంటుందా? ఒకసారి ఒక స్థితి, ఒకసారి మరొక స్థితి కాదు. సదా ఏకరస స్థితి ఉంటే శక్తి ఉంటుంది. స్థితి మారితే శక్తి తక్కువైపోతుంది. సదా తండ్రి స్మృతిలో ఉంటూ ఎక్కడైతే సేవా సాధనాలున్నాయో, ఛాన్స్ తీసుకొని ముందుకు వెళ్తూ ఉండండి. పరమాత్మ తోటలోని ఆత్మిక గులాబీలమని భావించి ఆత్మిక సుగంధాన్ని వ్యాపింపజేస్తూ ఉండండి. ఎంత మధురమైన సుగంధము! ఈ సుగంధాన్ని అందరు కోరుకుంటారు. ఈ ఆత్మిక సుగంధము అనేకమంది ఆత్మలతో పాటు మీ కళ్యాణం కూడా చేస్తుంది. ఎంతెంత ఆత్మిక సుగంధాన్ని ఎక్కడెక్కడ వ్యాపింపజేస్తున్నారో బాప్‌దాదా చూస్తారు. ఎక్కడైనా కొద్దిగా దేహాభిమానం మిక్స్ అయినా ఆత్మిక సుగంధము ఒరిజినల్‌గా ఉండదు. ఈ ఆత్మిక సుగంధం ద్వారా సదా ఇతరులను కూడా సుగంధభరితంగా చేస్తూ ఉండండి. సదా అచంచలంగా ఉన్నారా? ఏదైనా అలజడి కదిలించడం లేదు కదా? ఏం జరిగినా, వింటూ, చూస్తూ కొద్దిగా కూడా అలజడిలోకి రావడం లేదు కదా? ఎప్పుడైతే కొత్తదేమీ కాదో (నథింగ్ న్యూ) అలజడిలోకి ఎందుకు రావాలి? కొత్త విషయమైతే "ఏమిటి, ఎందుకు" అని అలజడిలోకి రావాలి. అనేక కల్పాలు జరిగింది - దీనినే డ్రామాపై నిశ్చయబుద్ధి అని అంటారు. మీరు సర్వశక్తివంతుని సాథీలు కనుక చింతలేని చక్రవర్తులు. అన్ని చింతలు తండ్రికి

ఇచ్చేశారు కనుక స్వయం సదా చింతలేని చక్రవర్తులుగా అయ్యారు. సదా ఆత్మిక సుగంధాన్ని వ్యాపింపజేస్తూ ఉంటే అన్ని విఘ్నాలు సమాప్తమైపోతాయి.

వరదానము :- “ప్రత్యక్షతా సమయాన్ని సమీపంగా తీసుకొచ్చే సదా శుభచింతక మరియు స్వ చింతక భవ. ”

సేవలో సఫలతకు ఆధారము శుభచింతక వృత్తి ఎందుకంటే మీ ఈ వృత్తి ఆత్మలలోని గ్రహణ శక్తిని లేక జిజ్ఞాసను పెంచుతుంది. దీనిద్వారా వాచా సేవ సహజంగా సఫలమవుతుంది. అంతేకాక స్వయం పట్ల స్వచింతన చేసే స్వచింతక ఆత్మ సదా మాయాప్రూఫ్‌గా, ఎవరి బలహీనతలనైనా గ్రహించడం నుండి, వ్యక్తులు మరియు వైభవాల ఆకర్షణ నుండి ప్రూఫ్‌గా అవుతుంది. కనుక ఎప్పుడైతే ఈ రెండు వరదానాలను ప్రాక్టికల్ జీవితంలో తీసుకొస్తారో అప్పుడు ప్రత్యక్షతా సమయం సమీపంగా వస్తుంది.

స్లోగన్ :- “ మీ సంకల్పాలను కూడా అర్పణ చేస్తే అన్ని బలహీనతలు స్వతహాగా దూరమైపోతాయి. ”

29-11-2020 ఓంశాంతి క్విజ్ రివైజ్: 23-01-1987 మధువనము

కనీసం 7 ప్రశ్నలకు కరెక్టుగా జవాబులుంటే పాస్ మార్కులు. అనగా 70% కావాలి

1) తోకచుక్కలంటే ఎవరు?

జవాబు –

2) అధికారమని దేనిని అంటారు?

జవాబు –

3) సఫలతా నక్షత్రాలు ఏ రెండు క్షేత్రాలలో, కర్మలలో సఫలత గురించి నిశ్చయబుద్ధి విజయులుగా ఉంటారు?

జవాబు –

4) సఫలతా నక్షత్రాలు ఎంత సఫలతయో అంత .... , ..., ... గా ఉంటారు.

5) ఈరోజు విశ్వంలో ఉన్న కష్టాలన్నిటికి కారణం ....

6) సఫలతా నక్షత్రాలు .... స్థితులై ప్రతి కర్మలో ఇతరులకు కూడా .... స్మృతినిప్పిస్తారు.

7) విఘ్నాలను కూడా ఒక మనోరంజన ఆటగా భావించి దాటుకునేవారిని .... అని అంటారు.

8) ఆత్మిక గులాబీలని ఎవరినంటారు? ....

9) సఫలతా నక్షత్రాలకు పరిస్థితి ఎలా అయిపోతుంది?

జవాబు –

10) జతపరచుము –

అ) బేహద్ బ్రాహ్మణ ప్రపంచమంతా	1) అనుభవీలుగా చేస్తాయి	( )
ఆ) సఫలతా నక్షత్రాలు	2) చింతలేని చక్రవర్తులు	( )
ఇ) తండ్రి వారిగా అవ్వడమంటే	3) సమస్యలు సమాప్తం	( )
ఈ) విఘ్నాలు	4) బ్రహ్మరాత్రిలో ప్రకటమవుతాయి	( )
ఎ) ఆత్మిక సుగంధము	5) అన్నిటికంటే శ్రేష్ఠమైనవి	( )
ఏ) సర్వశక్తివంతుని సాథీలు	6) శుభచింతక వృత్తి	( )
ఐ) దేహాభిమానులుగా అయితే	7) తండ్రి తోటకు అలంకారం	( )